Registered No. HSE/49. [Price : Rs.2-00 Paise

RIGHT TO INFORMATION

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 29] AMARAVATI, WEDNESDAY, NOVEMBER 22, 2017.

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 22nd November, 2017.

## L. A. BILL No. 29 of 2017

### A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH ADVOCATES' WELFARE FUND ACT, 1987:

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Sixty Eighth Year of the Republic of the India as follows:

Short title and commencement

1. (1) This Act may be called the Andhra Pradesh Advocates' Welfare Fund (Amendment) Act, 2017.

(2) It shall come into force with immediate effect.

Amendment of Section 4, Act 33 of 1987

2. In the Andhra Pradesh Advocates' Welfare Fund Act, 1987 (herein after referred to as the principal Act) in section 4, after sub-section (3), the following proviso shall be inserted, namely:-

"provided that the committee shall consist of the following till a separate Bar Council is constituted for the State of Andhra Pradesh after re-organization."

(a) The Advocate - General of Andhra Pradesh .. Chairman

(b) Secretary to Government, Legal & Legislative affairs & Justice, Law Department Member

(c) Secretary to Government, Revenue Department .. Member

(d) Registrar, High Court of Judicature at Hyderabad for the State of Telangana and the State of Andhra Pradesh. .. Member

(e) Three Advocates to be nominated by the Government. ...Members

(f) Secretary to the Bar Council who shall be Secretary Ex-officio of the Welfare Fund Committee without voting rights.

Amendment Section 9

3. In section 9 of the principal Act, in sub-section(2), after clause (h), the following clause shall be inserted, namely:

"Appoint a Secretary and other ministerial staff, if warranted to meet the contingency hindering the smooth and effective administration of the Welfare Fund, notwithstanding anything specified elsewhere in this Act,."

Amendment of Section 12

4. In Section 12 of the principal Act,

(i) In sub-section (1), for the words "fifty rupees", the words, "one hundred rupees" shall be substituted.

(ii) In sub-section (2), for the words "rupees fifty" the words, "one hundred rupees" shall be substituted.

Amendment of Section 12A

5. In section 12A of the principal Act, in sub-section (1) for the words and figures, "Rs.50/-", the words and figures, "Rs.100/-", for the words and figures, "Rs.43/-", the words and figures "Rs.86/-", and for, the words and figures Rs.7/-", the words and figures "Rs.14/-", shall be substituted.

## STATEMENT OF OBJECTS AND REASONS

Whereas, the Andhra Pradesh Advocates' Welfare Fund Act, 1987 was enacted for the constitution of a Welfare Fund for providing medical facilities for the members of the fund and their spouses, payment of retirement/death benefits, etc., in the State.

And whereas, post bifurcation, the jurisdiction of the *hitherto* Bar Council for the State of Andhra Pradesh being exercised over the entire State of Andhra Pradesh was challenged by way of Writ Petition in the Hon'ble High Court of Judicature at Hyderabad and a demand for a separate Bar Council for the State of Telangana was mooted. The Hon'ble High Court in W.P. No.17676 of 2014, dated 12-11-2014 held in favour of a separate Bar Council for the State of Telangana which order was suspended in the WAMP No.3595 of 2014 in Writ Appeal No.1453 of 2014, dated 05-02-2015 and the matter is pending adjudication.

And whereas, the Bar Council of India having regard to the fact of expiry of the term and the extended term of the Bar Council of the State of Andhra Pradesh, and since the High Court of Judicature at Hyderabad for the State of Telangana and for the State of Andhra Pradesh is a common High Court for both the States and the impermissibility of conducting elections to the individual Bar Councils of the States of Telangana and Andhra Pradesh due to pending litigation, constituted a Special Committee for the State of Andhra Pradesh and Telangana under section 8-A of the Advocates' Act, 1961 consisting of Chairman and (2) Members nominated in their proceedings No.BCI:D:3929/2017 (Council-AT) dated August 11, 2017.

And whereas, the provisions of the Andhra Pradesh Advocates' Welfare Fund Act, 1987 are to be implemented by a Welfare Fund Committee, some of the members of which being Ex-officio office bearers of the State Bar Council which is unified for both the States of Andhra Pradesh and Telangana as of now, and is also without a Chairman and Members as on date, a vacuum is caused in the Welfare Fund Committee. As the functions of the Welfare Fund Committee are in the nature of payment of fund to the Advocates on cessation or suspension of practice, providing for medical facilities for the members of the fund and their spouses, payment of retirement/death benefits etc., which cannot wait, and also to address the constant demand for enhancement of benefits payable to the Advocates by increasing the denomination of the Welfare Fund Stamp, an urgent need has arisen to provide for administering and managing the Advocates' Welfare Fund.

It is, proposed to enhance the Stamp Value of the Advocate Welfare Fund from Rs.50/- to Rs.100/- and to constitute an Adhoc Committee with the Advocate General as Chairman and other members to administer the fund as interium measure.

It is, therefore, proposed to amend the Andhra Pradesh Advocates' welfare fund Act, 1987, suitably.

**KOLLU RAVINDRA,**
MINISTER FOR LAW &JUSTICE,
SKILL DEVELOPMENT, YOUTH,
SPORTS,UNEMPLOYMENT BENEFITS,
NRI, EMPOWERMENT AND RELATIONS.

## MEMORAMDUM REGARDING DELEGATED LEGISLATION

Clause 1(2), 2(e), of the Andhra Pradesh Advocates' Welfare Fund (Amendment) Bill, 2017 authorise the Government to issue notification in respect of matters specified therein and generally to carryout the purpose of the Act. All notifications so made which are intended to cover matters mostly of procedural nature are to be laid on the Table of the Legislature of the State and will be subject to any modifications made by the Legislature.

The above provisions of the Bill regarding delegated Legislation are thus of normal type and are mainly intended to cover matters of procedure.

**KOLLU RAVINDRA,**
MINISTER FOR LAW &JUSTICE,
SKILL DEVELOPMENT, YOUTH,
SPORTS,UNEMPLOYMENT BENEFITS,
NRI, EMPOWERMENT AND RELATIONS.

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.**

The Andhra Pradesh Advocates' Welfare Fund, (Amendment) Bill, 2017, after it is passed by the Legislature of the State, may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**KOLLU RAVINDRA,**
MINISTER FOR LAW &JUSTICE,
SKILL DEVELOPMENT, YOUTH,
SPORTS,UNEMPLOYMENT BENEFITS,
NRI, EMPOWERMENT AND RELATIONS.

**M. VIJAYA RAJU,**
Secretary to State Legislature (I/c).

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2017, నవంబరు 22వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2017 లోని 29వ శాసనసభ బిల్లు

**ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల సంక్షేమ నిధి చట్టము, 1987ని ఇంకనూ సవరించుటకైన బిల్లు.**

భారత ప్రజా రాజ్యపు అరవై ఎనిమిదవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి ఈ క్రింది విధముగా శాసనము చేసినది:-

సంగ్రహనామము మరియు ప్రారంభము.

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల సంక్షేమ నిధి (సవరణ) చట్టము, 2017 అని పేర్కొనవచ్చును.

(2) ఇది వెంటనే అమలులోనికి వచ్చును.

4వ పరిచ్ఛేదమునకు సవరణ.

1987లో 33వ చట్టం.

2. ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల సంక్షేమనిధి చట్టం, 1987 (ఇందు ఇటు పిమ్మట ప్రధాన చట్టమని పేర్కొనబడు)లోని 4వ పరిచ్ఛేదములో, ఉపపరిచ్ఛేదం (3) తరువాత ఈ క్రింది వినాయింపును చొప్పించవలెను. అదేదనగా.-

"అయితే, పునర్వ్యవస్థీకరణ జరిగిన తరువాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమునకు ఒక ప్రత్యేక బార్ కౌన్సిలును ఏర్పాటు చేయునంత వరకు ఈ క్రింది వారితో కూడిన కమిటీని ఏర్పాటు చేయవలెను."

(ఎ) ఆంధ్రప్రదేశ్ అడ్వకేటు జనరల్ --- ఛైర్మన్

(బి) ప్రభుత్వ కార్యదర్శి, న్యాయ, శాసన వ్యవహారములు మరియు న్యాయ పాలన, న్యాయశాఖ --- సభ్యుడు

(సి) ప్రభుత్వ కార్యదర్శి, రెవిన్యూశాఖ --- సభ్యుడు

(డి) తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు హైదరాబాదులో వున్న ఉన్నత న్యాయస్థానపు రిజిస్ట్రారు --- సభ్యుడు

(ఇ) ప్రభుత్వముచే నామనిర్దేశము చేయబడు ముగ్గురు న్యాయవాదులు --- సభ్యులు

(ఎఫ్) బార్ కౌన్సిలు కార్యదర్శి ఓటింగు హక్కు లేకుండా సంక్షేమనిధి కమిటీకి పదవి రీత్యా కార్యదర్శిగా ఉండవలెను.

9వ పరిచ్ఛేదమునకు సవరణ

3. ప్రధాన చట్టములోని 9వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదం (2)లో, ఖండం (హెచ్) తరువాత ఈ క్రింది ఖండంను చొప్పించవలెను, అదేదనగా:-

"ఈ చట్టములో మరొక చోట ఏవిధంగా నిర్దిష్టపరచబడిఉన్నప్పటికీ, సంక్షేమనిధిని సజావుగానూ మరియు సమర్థవంతంగానూ నిర్వహించుటలో సంభవించగల ఆటంకమును నివారించుట తప్పనిసరి అయినట్లయితే ఒక కార్యదర్శిని మరియు మినిస్టీరియల్ సిబ్బందిని నియమించవచ్చును."

12వ పరిచ్ఛేదమునకు సవరణ

4. ప్రధాన చట్టములోని 12వ పరిచ్ఛేదములో,

(i) ఉపపరిచ్ఛేదము (1)లో "ఏభై రూపాయలు" అను పదములకు బదులుగా "వంద రూపాయలు" అను పదములను ఉంచవలెను.

(ii) ఉపపరిచ్ఛేదము (2)లో "ఏభై రూపాయలు" అను పదములకు బదులుగా "వంద రూపాయలు" అను పదములను ఉంచవలెను.

12ఏ పరిచ్ఛేదమునకు సవరణ

5. ప్రధాన చట్టములోని 12ఏ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1)లో "రూ. 50/-" అనే పదములు, అంకెలకు బదులుగా "రూ. 100/-" అను పదములు, అంకెలను మరియు "రూ. 43/-" అనే పదములు, అంకెలకు బదులుగా "రూ. 86/-" అను పదములు, అంకెలను మరియు "రూ. 7/-" అనే పదములు, అంకెలకు బదులుగా "రూ. 14/-" అనే పదములు, అంకెలను ఉంచవలెను.

## ఉద్దేశాలు - కారణాలు

నిధి సభ్యులకు మరియు వారి భార్య/భర్తలకు వైద్య సదుపాయములను కల్పించుటకు, విరమణ/మరణ ప్రయోజనాలు మొదలైన వాటిని చెల్లించడానికిగాను రాష్ట్రంలో ఒక 'సంక్షేమ నిధి'ని ఏర్పాటు చేయడానికై ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల సంక్షేమ నిధి చట్టం, 1987 చేయబడింది.

అయితే, విభజన తరువాత యావత్తు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అంతటా ఇంతవరకు వినియోగిస్తున్నట్టి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బార్ కౌన్సిల్ అధికార పరిధిని హైద్రాబాదులోని గౌరవ ఉన్నత న్యాయస్థానములో రిట్ పిటిషన్ ద్వారా సవాలుచేసి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిలును ఏర్పాటు చేయాలని కోరుతూ ప్రతిపాదించబడి గౌరవ ఉన్నత న్యాయస్థానము డబ్ల్యు.పి.నెం.17676/2014లో 12-11-2014 తేదీన తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక బార్ కౌన్సిలు ఏర్పాటుకు అనుకూలంగా తీర్పును ఇవ్వడం జరిగింది. అది 5-2-2015 తేదీన రిట్ అపీలు నెం.1453/2014లోని డబ్ల్యు.ఏ.ఎం.పి.నెం.3595/2014 ద్వారా నిలిపివేయబడి పెండింగులో ఉంది.

అయితే, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బార్ కౌన్సిలు కాలపరిమితి, పొడిగించబడిన కాలపరిమితి ముగియుట మరియు హైదరాబాదులోని తెలంగాణ రాష్ట్రానికి మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి గల హైకోర్టు ఉమ్మడి ఉన్నత న్యాయస్థానముగా ఉన్న విషయాన్ని మరియు వ్యాజ్యం పెండింగులో ఉన్న కారణంగా తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల బార్‌కౌన్సిళ్ళకు విడివిడిగా ఎన్నికలు నిర్వహించడం అనుమతించదగదన్న విషయాన్ని దృష్టిలో ఉంచుకొని భారత బార్ కౌన్సిలు, న్యాయవాదుల చట్టం, 1961లోని 8-ఏ పరిచ్ఛేదం క్రింద ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలకు, 2017 ఆగస్టు 11వ తేదీ గల ప్రొసీడింగుల నెం.బిసిఐ:డి:3929/2017 (కౌన్సిలు - ఏటి)లో, ఛైర్మన్ మరియు నామనిర్దేశిత (2) ఇద్దరు సభ్యులతో కూడిన ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది.

కాగా, ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల సంక్షేమ నిధి చట్టము, 1987లోని నిబంధనలను సంక్షేమ నిధి కమిటీ అమలుపరచవలసి వున్నందున, ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణా రెండు రాష్ట్రాలకు కలిపి ఒకటిగా వున్నట్టి రాష్ట్ర బార్ కౌన్సిలు, ఛైర్మను, మరియు సభ్యులు లేకుండా పదవీ రీత్యా కార్యనిర్వాహక సభ్యులు మాత్రమే వున్నందున సంక్షేమ నిధి కమిటీలో వెలితి ఏర్పడి ప్రాక్టీసు ముగియటం లేదా తాత్కాలికంగా నిలిపి వేయబడిన కారణంగా న్యాయవాదులకు ఆర్థిక సహాయాన్ని అందించే స్వభావముగల సంక్షేమ నిధి కమిటీ కృత్యములు ఏమాత్రము ఆలస్యము లేకుండా తన సభ్యులకు మరియు వారి భార్య/భర్తలకు వైద్య సదుపాయాలను కల్పించడానికి, లేదా విరమణ/మరణ ప్రయోజనాలు చెల్లించడానికి గాను సంక్షేమ నిధి స్టాంపు విలువను పెంచడం ద్వారా న్యాయవాదులకు చెల్లించదగు ప్రయోజనాలను మరింత ఎక్కువ చేయాలనే నిరంతర డిమాండును పరిష్కరించడానికి సదరు న్యాయవాదుల సంక్షేమ నిధిని వ్యవస్థీకరించి నిర్వహించవలసిన సత్వర అవసరం ఏర్పడింది.

న్యాయవాదుల సంక్షేమ నిధి స్టాంపు విలువను రూ.50/-ల నుండి రూ.100/-లకు పెంచడానికి మరియు మధ్యకాలీన చర్యగా నిధిని నిర్వహించడానికి అడ్వకేటు జనరలు ఛైర్మనుగాను మరియు ఇతర సభ్యులతో ఒక అడ్‌హాక్ కమిటీని ఏర్పాటు చేయడానికి ప్రతిపాదించడమైనది.

అందుచేత, ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల సంక్షేమ నిధి చట్టము, 1987ను తగురీతిగా సవరించడానికి ప్రతిపాదించడమైనది.

కొల్లు రవీంద్ర,
న్యాయ మరియు న్యాయపాలన,
నైపుణ్యాభివృద్ధి, యువజన, క్రీడలు, నిరుద్యోగభృతి,
ఎన్ఆర్ఐ సాధికారిత మరియు సంబంధాల శాఖ మంత్రి.

## ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన వివరణ

న్యాయవాదుల సంక్షేమ నిధి (సవరణ) బిల్లు, 2017లోని ఖండములు 1(2), 2(ఇ) అందులో నిర్దిష్టపరచిన విషయాలకు సంబంధించి అధిసూచన జారీచేయుటకు, మరియు సాధారణముగా ఈ చట్టపు ప్రయోజనాలను నెరవేర్చుటకు ప్రభుత్వమునకు ప్రాధికారమిచ్చుచున్నది. అట్లు జారీచేయబడిన అధిసూచనలు చాలావరకు ప్రక్రియాపరమైన స్వభావము గల విషయాలకై ఉద్దేశించినవే. వాటిని రాష్ట్ర శాసనమండలి ఉభయ సదనముల యొక్క సమక్షంలో ఉంచవలెను. మరియు అవి శాసనమండలి చేయు ఏవేని మార్పులకు లోనైఉండును.

కనుక, ప్రదత్త శాసన నిర్మాణమునకు సంబంధించిన బిల్లులోని పై నిబంధనలు సాధారణమైనవి మరియు ప్రధానముగా ప్రక్రియాపరమైన విషయముల కొరకు ఉద్దేశింపబడినవి.

**కొల్లు రవీంద్ర,**
న్యాయ మరియు న్యాయపాలన,
నైపుణ్యాభివృద్ధి, యువజన, క్రీడలు, నిరుద్యోగభృతి,
ఎన్ఆర్ఐ సాధికారిత మరియు సంబంధాల శాఖ మంత్రి.

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల సంక్షేమ నిధి (సవరణ) బిల్లు, 2017ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట, భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తం గవర్నరుకు సమర్పించవలెను.

కొల్లు రవీంద్ర,
న్యాయ మరియు న్యాయపాలన,
నైపుణ్యాభివృద్ధి, యువజన, క్రీడలు, నిరుద్యోగభృతి,
ఎన్ఆర్ఐ సాధికారిత మరియు సంబంధాల శాఖ మంత్రి.

**ఎం. విజయ రాజు,**
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి (ఇన్‌ఛార్జి).

Printed by the Commissioner of Printing, at A. P. Legislative Assembly Printing Press, Amaravati